




తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుడి చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 267 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 25 - ఆగస్టు - 2026

Published From Kurnool : Circulated at `Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## ఒకేసారి వస్తున్న రైళ్లు - ఔటర్ల వద్దే పడిగాపులతో ప్రయాణికులకు నరకం



ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు వచ్చేలా రైల్వే షెడ్యూళ్లు

పరిమిత ప్లాట్‌ఫారమ్‌లు ఉండటంతో తప్పని ఇబ్బందులు

ఖాళీ లేక ఔటర్ సిగ్నళ్ల వద్దే రైళ్ల నిరీక్షణ

ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు వచ్చేలా రైల్వే షెడ్యూళ్లు

ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు వచ్చేలా రైల్వే షెడ్యూళ్లు

ఢిల్లీ : రైల్వే అధికారుల సమన్వయ లోపం ప్రయాణికులకు శాపంగా మారుతోంది. లోపభూయిష్టమైన రైల్వే షెడ్యూళ్లు ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయి. ఏకకాలంలో రెండు, మూడు రైళ్లు గుంటూరు స్టేషన్‌కు వచ్చేలా టైమ్‌టేబుల్ రూపొందించారు. పరిమిత ప్లాట్‌ఫారమ్‌లు, ట్రాక్‌లు ఉన్న స్టేషన్లలో మిగతా..2లో

## తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం



బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణలో రెండ్రోజులు అతిభారీ వర్షాలు

పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్

ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు మళ్లీ ఊపందుకున్నాయి. రానున్న రెండు రోజుల పాటు (ఆగస్టు 24, 25 తేదీల్లో) రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ సూచన ప్రకారం, సోమవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి మిగతా..2లో

## జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్



2

➤ తెలంగాణలో 121 కొత్త మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ జారీ చేయడంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

➤ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే..

➤ జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వకుండా లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం జారీ చేస్తున్నారంటూ మండిపడ్డారు.

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై

## సీఎం రేవంత్‌తో భట్టి విక్రమార్క భేటీ

# కొండా సుస్మిత, చిన్నారెడ్డిల అంశంపై చర్చ!

- లండన్ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశం
- తెలంగాణలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం



హైదరాబాద్: : లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. అమెరికా పర్యటనకు కేంద్రం నిరాకరణ, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. వీటితో పాటు కొండా సుస్మిత, చిన్నారెడ్డిల అంశాలపై మాట్లాడినట్లు తెలిసింది. పెట్టుబడులే లక్ష్యంగా 3 రోజుల పాటు లండన్‌లో పర్యటించిన సీఎం విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని భారత్‌కు చేరుకున్నారు. ఈ ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా చేరుకొని ఘన స్వాగతం పలికారు. మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు : రాజకీయ అంశాలపై హైదరాబాద్ వచ్చిన తర్వాత అన్ని మాట్లాడతానని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మూడ్రోజుల లండన్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన అంశంపై బలమైన మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

## 22పై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్న ప్రతిపక్షాలు

- హైదరాబాద్‌లో 22పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు.
- ఈ అంశంపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయన మండిపడ్డారు.



హైదరాబాద్, ఆగస్టు 24: హైదరాబాద్‌లో 22ఎూపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 22పై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు. అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు. అందులో రిపీటెడ్ కాల్స్ తొలగిస్తే.. 980 వచ్చాయన్నారు. వాటిలో 547 వ్యవసాయానికి అనుబంధమైనవి, 433 వ్యవసాయేతర కాల్స్ అని వివరించారు. రిజిస్ట్రేషన్ కాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొందరు దొంగ జీవోలు, మిగతా..2లో

# చదువుకున్నా ఉద్యోగం దొరకదా?

- తెలంగాణ యువత భవిష్యత్తు ఎటు..?
- 1529 ఏళ్ల యువతలో 18.1 శాతం నిరుద్యోగం
- పట్టణ యువతలో 22 శాతం.. యువతుల్లో ఏకంగా 28.6 శాతం
- చదువునైపుణ్యంఉద్యోగం మధ్య పెరుగుతున్న అంతరం




హైదరాబాద్, ఆగస్టు 24 (వార్త నిర్భయం): తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక శక్తి. కానీ అదే యువతకు చదువు పూర్తయిన తర్వాత సరైన ఉద్యోగం దొరకడం పెద్ద సవాలుగా మారుతోందా? తాజాగా వెలువడిన నైపుణ్యాభివృద్ధి, ఉపాధిపై నివేదికలోని గణాంకాలు ఈ ప్రశ్నను మరోసారి ముందుకు తెచ్చాయి. తెలంగాణలో 15 నుంచి 29 ఏళ్ల వయస్సున్న యువతలో నిరుద్యోగం 18.1 శాతంగా నమోదైనట్లు నివేదిక ఆధారంగా వెలువడిన తాజా సమాచారం వెల్లడిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో యువత నిరుద్యోగం 22 శాతంగా ఉండగా, పట్టణ యువతుల్లో ఈ రేటు 28.6 శాతానికి చేరింది. పట్టణ యువకుల్లో ఇది 19.2 శాతంగా ఉంది.

### యువతుల పరిస్థితి మరింత ఆందోళనకరం

పట్టణ తెలంగాణలో యువకులతో పోలిస్తే యువతుల నిరుద్యోగ రేటు గణనీయంగా ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఉద్యోగ మార్కెట్‌లోకి మహిళలు ప్రవేశించేందుకు నైపుణ్యాలకే కాకుండా రవాణా, భద్రత, కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ అవకాశాల స్వభావం వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతున్నాయని NITI Aayogకు సంబంధించిన తాజా పరిశోధనలు కూడా సూచిస్తున్నాయి. డిగ్రీ ఉంది.. ఉద్యోగం ఎక్కడ? యువత చదువుకుంటోంది. డిగ్రీలు, డిప్లొమాలు, వివిధ కోర్సులు పూర్తి చేస్తోంది. కానీ చదువుకున్న అర్హతలకు మిగతా..2లో

## విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు..

# ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

### మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- ఏడాదికి 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం
- 2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు
- రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు



వివరాలు 2లో..

- ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్

ఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు.

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా



2

➤ పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి

➤ విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి

➤ ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య

అమరావతి: తాను కొత్త పార్టీని ప్రారంభించపోతున్నట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..

# గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

- దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ
- సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- 11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ




అమరావతి : వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన 'గొర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గొర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గొర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం" అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో మిగతా..2లో

## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

- ఏలూరు జిల్లాలో పర్యటిస్తున్న భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న విత్తనాన్ని ఆవిష్కరించనున్న ఉపరాష్ట్రపతి
- ఈ కార్యక్రమంలో పాల్గొననున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు
- ఇది రైతులకు మేలు చేకూర్చే కీలక ముందడుగు అన్న మంత్రి నారా లోకేశ్
- ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ఏలూరు, కృష్ణా జిల్లాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు



అమరావతి : భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గన్నవరం విమానా శ్రయంలో మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాలుపం చుకోనున్నారు. వివరాల్లోకి వెళితే, ముసునూరు మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా

ఈ విషయానికి సంబంధించి ఆయన ఈరోజు మరింత క్లారిటీ ఇచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు తన నూతన రాజకీయ పార్టీకి సంబంధించిన పేరు, జెండా, విధివిధానాలు మరియు పూర్తి ప్రణాళికను విజయవాడ వేదికగా అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు, ప్రజల తరఫున గొంతుక వినిపించేందుకు చట్టసభల్లో ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని విజయసాయి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఏకైక ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సమస్యలను నేరుగా సభల వరకు తీసుకెళ్లేందుకు ఒక బలమైన స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

## సీఎం రేవంత్‌తో భట్టి విక్రమార్క భేటీ
## కొండా సుస్మిత, చిన్నారెడ్డిల అంశంపై చర్చ!

దేశ ప్రయోజనాల కోసం ఈ విషయంలో అండగా నిలిచిన పార్టీ, నాయకులు, ప్రజలకు కృతజ్ఞతలు అంటూ రాసుకొచ్చారు. రాజకీయ కారణాలతోనే ఆపేశారు : లండన్‌లో షెడ్యూలు ప్రకారం సమావేశాలు, కార్యక్రమాలను ముగించినట్లు సీఎం తెలిపారు. ముందస్తు షెడ్యూలు ప్రకారం బోస్టన్‌కు వెళ్లాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం రాజకీయ కారణాలతో అమెరికా పర్యటనకు పర్మిషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రపంచంలోని అత్యుత్తమ సంస్థలను తెలంగాణకు తీసుకురావడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఐవీలీగ్, ప్రపంచ అత్యున్నత సంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలనే యువత ఆకాంక్షలకు ఈ పర్యటన సమాధానంగా నిలిచేదన్న సీఎం రేవంత్ రెడ్డి దేశ నిర్మాణం, యువత భవిష్యత్తుపై రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ లో నేతల తీరుపై చర్చించి నేడు ఓ నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది.

## 22పై కొత్త కథలు అల్లి ప్రజలను
## భయపెడుతున్న ప్రతిపక్షాలు

మెమోలు తెచ్చి రిజిస్ట్రేషన్ కోసం ఒత్తిడి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అలాంటివారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదని మంత్రి పొంగులేటి కుండ బద్దలు కొట్టారు. సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు ఉన్నాయని గుర్తు చేశారు. తెర ముందు సామాన్యులను పెట్టి వెనక తమ ఎజెండాను అమలు చేస్తున్నారని అన్నారు. వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పలువురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఖరీదైన కార్లు తీసుకుని సిఎస్7, సిఎస్14 భూములు రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ విషయాన్ని లేవనెత్తడంతో వివాదంలో పడ్డాయని వివరించారు. ఆ 811 ఎకరాల భూములపై విచారణకు సిద్ధమా? అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సర్వే నంబర్ 403లో సీఎం రేవంత్ రెడ్డి నివాసం ఉంటుందని అన్నారు. ఆ సర్వేలో1,288 ఎకరాలు ఉండగా రెండు ప్లాట్లు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల ఆ సర్వే మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లితే సరిచేశామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.

## జాబ్ నోటిఫికేషన్లు నిల్..
## లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లిక్కర్ అమ్మకాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.

### 121 కొత్త మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్

తెలంగాణలో కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నట్లు ఆదివారం ప్రకటన వెలువడింది. సుమారు 18 కంపెనీలకు చెందిన మద్యం సరఫరాదారులు ఈ బ్రాండ్లను రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది.


## తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం

అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇవి కాకుండా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ సహా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. వర్షం సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ నగరం, దాని పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదులు, వాగుల సమీపంలో నివసించే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని, అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు..
## ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'వెట్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరోసారి తన వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్–5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.

## పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్..
## 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు



(జేయూఐ–ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్, ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుచేస్తూ, సైన్యం తీరును ఆయన తూర్పారబట్టారు. పెషావర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ, దేశంలో నిరంతర అణచివేత, రక్తపాతం కొనసాగితే నూతన భౌగోళిక సరిహద్దులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, సైన్యం ప్రగల్భాలు పలకడం ఎంతమాత్రం సరికాదని ఆయన మండిపడ్డారు. 1971 యుద్ధానికి ముందు నాటి ఆర్మీ చీఫ్ యాహ్యా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. "మేము శత్రువులతో పర్వతాల్లో, ఎడారుల్లో, వీధుల్లో పోరాడతాం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అని యాహ్యా ఖాన్ నాడు అన్నారని, కానీ చివరకు పాకిస్థాన్ సైన్యం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని రెహ్మాన్ ఎద్దేవా చేశారు. భారత్‌తో కేవలం 13 రోజుల పాటు జరిగిన ఆ యుద్ధం ఫలితంగానే బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, 1971 డిసెంబర్ 16న సుమారు 93,000 మంది పాకిస్థాన్ సైనికులు భారత దళాల ఎదుట లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. నాటి పరిస్థితులకు, నేటికీ పెద్దగా వ్యత్యాసం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సైన్యం సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని ఫజ్లుర్ రెహ్మాన్ అభిప్రాయపడ్డారు.

## రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి.. గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

మొదటి పేజి తరువాయి




17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో విలువ జోడింపు (ఋశ్రీబవ ా౬ఎఎఙఅశీఅ) ప్రాధాన్యతను వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే, వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60–70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని విశ్లేషించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. "గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ–బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన 'అవుట్ ఆఫ్ బాక్స్' ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

గ్రామంలోని గౌర్మెట్ పాప్‌కార్న్ పరిశ్రమ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, ఆ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన దేశంలోనే మొట్టమొదటి నాన్–జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని ఉపరాష్ట్రపతి లాంఛనంగా ఆవిష్కరిస్తారు. అనంతరం పాప్‌కార్న్ సాగు చేస్తున్న మొక్కజొన్న రైతులను సత్కరించనున్నారు. వ్యవసాయ రంగంలో ఇది ఒక ముఖ్యమైన ఆవిష్కరణగా భావిస్తున్నారు. ఈ పర్యటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఏలూరుకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందని తెలిపారు. "రైతుల కోసం ఆవిష్కరణలు, వారికి మరింత విలువను సృష్టించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఉపరాష్ట్రపతి భద్రతా సిబ్బంది, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజీపీ జీవీజీ అశోక్ కుమార్, ఏలూరు, కృష్ణా జిల్లాల ఎస్పీలతో కూడిన ఉన్నత స్థాయి బృందం అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించి భద్రతను సమీక్షించింది. ఉపరాష్ట్రపతి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని,



అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ముసునూరుకు ప్రయాణమయ్యారు.

## ఒకేసారి వస్తున్న రైళ్లు – ఔటర్ల వద్దే పడిగాపులతో ప్రయాణికులకు నరకం

మొదటి పేజి తరువాయి



ఒకే సమయంలో రైళ్లు వస్తున్నాయి. లేదా కేవలం ఒకట్రెండు నిమిషాల వ్యవధిలో వేర్వేరు రైళ్లు వచ్చేలా షెడ్యూల్ చేశారు. దీనివల్ల ప్రయాణికులకు తీవ్ర అవాంతరాలు ఏర్పడుతున్నాయి. ముందు వచ్చిన రైలుకు ప్లాట్‌ఫారమ్ ఇస్తే, వెనుక వచ్చిన రైళ్లు ఔటర్ సిగ్నళ్ల వద్దనే నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఒక్క నిమిషం వ్యవధిలోనే రాకపోకలు : ప్రధాన స్టేషన్లలో రైళ్ల రాకపోకల షెడ్యూల్ అస్తవ్యస్తంగా మారింది. ఇతర ఓవర్ ల్యాపింగ్ రైళ్లతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఉదాహరణకు సికింద్రాబాద్–అనకాపల్లి ఎక్స్‌ప్రెస్ (17043) సోమవారం తెల్లవారుజామున 3.29 గంటలకు గుంటూరు స్టేషన్‌కు చేరుకోవాలి. సరిగ్గా ఒక్క నిమిషం వ్యవధిలో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (18464) 3.30 గంటలకు రావాలి. సికింద్రాబాద్–నహర్‌లాగూన్ (07046) మధ్యాహ్నం 1.20 గంటలకు గుంటూరు స్టేషన్ నుంచి నిష్క్రమించాల్సి ఉంది. సరిగ్గా అదే సమయానికి (మధ్యాహ్నం 1.20 గంటలకు) మార్కాపురం–తెనాలి మెము (67239) చేరుకోవాలి. ఇలాంటి షెడ్యూళ్ల వల్ల ఏ రైలుకు ఎక్కడ ప్లాట్‌ఫారమ్ ఇవ్వాలో తెలియక సిబ్బంది సైతం తలలు పట్టుకుంటున్నారు. ఒకే సమయానికి క్రాసింగ్‌లు : కాకినాడ–ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ (17221) మధ్యాహ్నం 1.40 గంటలకు స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. కటిహార్–యశ్వంత్‌పూర్ (06752) రైలు సరిగ్గా 1.40 గంటలకే స్టేషన్‌లోకి రావాల్సి ఉంది. చర్లపల్లి–నాగర్‌కోయిల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ (16358–శనివారం), డోన్–గుంటూరు ప్యాసింజర్ (17227–రోజువారీ) రైళ్లు రెండూ సరిగ్గా మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు జంక్షన్‌కు చేరుకునేలా షెడ్యూల్ చేశారు. ఒకే సమయంలో రెండు రైళ్లు రావడం వల్ల ఒక రైలుకు ప్లాట్‌ఫామ్ ఇస్తే, మరొక రైలును ఔటర్ సిగ్నల్ వద్ద నిలిపేయాల్సి వస్తోంది. దీంతో ఆయా రైళ్లలోని ప్రయాణికులు చాలాసేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఒకేసారి మూడు రైళ్లు : రెండు రైళ్లు ఒకేసారి రావడమే కష్టం అనుకుంటే, ఏకంగా మూడు రైళ్లకు ఒకే సమయాన్ని కేటాయించారు. సిల్చార్–చర్లపల్లి (15646–శుక్రవారం), చర్లపల్లి–అగర్తల (17031–సోమవారం), నరసాపురం–హుబ్లి అమరావతి ఎక్స్‌ప్రెస్ (17225–రోజువారీ) రైళ్లు ఒకే సమయానికి నమోదు కావడం గమనార్హం. ఈ మూడు రైళ్లు ఉదయం 9.05 గంటలకు వచ్చి 9.10 గంటలకు బయల్దేరేలా సమయం ఇచ్చారు. రోజువారీ మెము రైళ్ల పరిస్థితీ ఇంతే. రేపల్లె–గుంటూరు (67234), నరసాపురం–గుంటూరు (67247) ప్యాసింజర్ రైళ్లు రాత్రి 7.55 గంటలకు ఒకేసారి గుంటూరు జంక్షన్ చేరుకునేలా షెడ్యూల్ వేశారు. అర్ధరాత్రి కూడా ఆగని తిప్పలు : పగటి పూటే కాదు రాత్రి వేళల్లో కూడా ఈ ఓవర్ ల్యాపింగ్ సమస్య వేధిస్తోంది. చర్లపల్లి–తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్ (17077) బుధవారం రాత్రి 11.50 గంటలకు స్టేషన్‌కు వస్తుంది. 12 గంటలకు బయల్దేరుతుంది. సరిగ్గా అదే సమయంలో విశాఖపట్నం దురంతో (22204) రాత్రి 11.53 గంటలకు వచ్చి 11.55 గంటలకు వెళ్తుంది. ఈ రెండు రైళ్ల రాకపోకల మధ్య ఉన్న గ్యాప్ కేవలం నిమిషాలే. స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్‌లు ఖాళీ లేక ఔటర్ వద్ద రైళ్లను ఆపేస్తుండటంతో గమ్యస్థానాలకు చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి, రైళ్ల షెడ్యూళ్లలో ఉన్న లోపాలను సరిదిద్దాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?'
## రాహుల్‌పై సీఎం యోగి ఫైర్



మనువు గురించి తెలుసుకోవాలంటే ప్రాచీన భారతీయ గ్రంథాలను చదవాలని సూచించారు. ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఇటీవల మహారాష్ట్రలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను గురించి చెబుతున్నా. మహిళలు మనుస్మృతి సంకెళ్ల నుంచి బయటపడాలని రాహుల్ పిలుపునిచ్చారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు ఉన్నాయి. కేవలం రాహుల్ గాంధీగా ఆయనపై దేశ ప్రజలకు పెద్దగా అంచనాలు లేవు. అయితే ప్రతిపక్ష నేత హోదాలో మాత్రం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేశారు. కానీ భారత సంప్రదాయాలు, వారసత్వాన్ని అవమానించడం మీ జన్మహక్కుగా భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. మనుస్మృతిపై వ్యాఖ్యలు చేసే ముందు ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి. మనువు గురించి తెలుసుకోవాలంటే అథర్వవేదం, శతపథ బ్రాహ్మణం, మత్స్య పురాణం వంటి గ్రంథాలను చదవాలి. మనువు, భారతీయ సంప్రదాయాలపై పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదు.

### యోగి ఆదిత్యనాథ్, ఉత్తర్ ప్రదేశ్ సీఎం
### ఎమర్జెన్సీపై వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటాన్ని కూడా సీఎం యోగి తప్పుపట్టారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, ఆ పార్టీ చరిత్రను గుర్తు చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత వ్యవహరిస్తున్న తీరు అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు యూపీని, విదేశాలకు వెళ్తే భారత్‌ను కించపరిచేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా దేశ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో శ్రీరాముడి ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని తప్పుపట్టారు.

### జంతర్ మంతర్ ఘటనపైనా ప్రస్తావన

ప్రధాని నరేంద్ర మోదీపై జంతర్ మంతర్ వద్ద ఓ యువతి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారమైన వివాదాన్ని కూడా సీఎం యోగి ప్రస్తావించారు. అయితే ఆ యువతి, ఆమె తల్లి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారని తెలిపారు. 'రాజకీయ విమర్శలకు కూడా కొన్ని హద్దులు ఉండాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో దేశ యువత భవిష్యత్తును ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు? భారత వారసత్వాన్ని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారు? దేశ భవిష్యత్తును ఎందుకు ప్రమాదంలోకి నెట్టాలనుకుంటున్నారు? ప్రతిపక్ష నేతగా రాహుల్ పార్లమెంట్‌లో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని దేశం ఆశించింది. కానీ ఆ అవకాశాన్ని ఆయన వృథా చేసుకున్నారు. అమేథీ, రాయ్ బరేలీ ప్రాంతాల ప్రజలు గాంధీ కుటుంబానికి మద్దతు ఇస్తున్నాయి. అయినప్పటికీ ఆ కుటుంబ రాజకీయాల కారణంగా ఆ ప్రాంతం గుర్తింపు సంక్షోభం ఎదుర్కొంటోంది' అని యోగి ఆరోపించారు. ఇటీవల ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సాంప్రదాయ సమాజంలో మహిళలను కేవలం కూతురు, భార్య లేదా తల్లి అనే మూడు బాక్సులకే పరిమితం చేసే ధోరణి ఉందని విమర్శించారు. ఆ పాత్రల్లో తప్పు లేనప్పటికీ, మహిళల గుర్తింపు కేవలం వాటికే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. . మహిళలు తమ గుర్తింపును తామే చాటుకోవాలని, ఎవరికీ తలవంచకుండా హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. పితృస్వామ్య భావజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొని తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు.

మొదటి పేజి తరువాయి

## చదువుకున్నా ఉద్యోగం దొరకదా?


సరిపోయే ఉద్యోగం దొరకడం మరో సవాలుగా మారుతోంది. NITI Aayog Ô□C² skilling నివేదికలో విద్య, శిక్షణ నుంచి ఉద్యోగంలోకి మారే దశను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. పరిశ్రమల భాగస్వామ్యం, ఖజూజూతీవత్‌ఱఎవ–ఒష్ట్రఱజూ అవకాశాలు, మార్కెట్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణను పెంచాల్సిన అవసరం ఉందని నివేదిక సూచించింది.

### ప్రభుత్వానికి కీలక ప్రశ్నలు

యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు ఫలిస్తున్నాయి? ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షలాది మంది పోటీ పడుతున్న సమయంలో ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు ఎలా కల్పించాలి? డిగ్రీ పూర్తిచేసిన ప్రతి యువకుడికి ఉద్యోగం సాధించే స్థాయిలో నైపుణ్య శిక్షణ అందుతున్నదా? ముఖ్యంగా పట్టణ యువతుల్లో 28.6 శాతం నిరుద్యోగం నమోదైన నేపథ్యంలో మహిళల కోసం ప్రత్యేక వఎజూశ్రీశీవఎవత్‌ంఎఱశ్రీఱఅఙ కార్యక్రమాలు అవసరం లేదా? ఇవి ఇప్పుడు ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు.

### ఉద్యోగం కోసం మరో రాష్ట్రానికి వెళ్లాల్సిందేనా?

తెలంగాణలో విద్యా సంస్థలు, ఐటీ, పరిశ్రమలు, సేవా రంగం




విస్తరిస్తున్నప్పటికీ స్థానిక యువతకు వారి అర్హతలకు సరిపోయే స్థిరమైన ఉపాధి అందుబాటులోకి రావడం కీలకం. ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు లేదా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి తగ్గాలంటే జిల్లా స్థాయిలోనే పరిశ్రమలు, skill centres, apprenticeships, start- అవకాశాలు పెరగాల్సిన అవసరం ఉంది. నిరుద్యోగం కేవలం గణాంకం కాదు 18.1 శాతం, 22 శాతం, 28.6 శాతం అనే సంఖ్యల వెనుక వేలాది కుటుంబాల ఆశలు ఉన్నాయి. ఒక యువకుడి చదువు కోసం కుటుంబం చేసిన అప్పు ఉంటుంది. ఒక యువతి ఉద్యోగం కోసం చేసిన సంవత్సరాల శ్రమ ఉంటుంది. ఒక కుటుంబం తమ పిల్లలకు మంచి భవిష్యత్తు వస్తుందని పెట్టుకున్న నమ్మకం ఉంటుంది. అందుకే నిరుద్యోగం కేవలం గణాంకం కాదు.. రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశం. ప్రభుత్వం చెప్పాల్సిన సమాధానం ఏమిటి?తెలంగాణ యువతకు వచ్చే ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు? జిల్లాల వారీగా ఎన్ని ఉపాధి అవకాశాలు? ఎన్ని apprenticeship అవకాశాలు? మహిళల కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఉద్యోగ, నైపుణ్య కార్యక్రమాలు? ప్రైవేట్ పరిశ్రమలతో ప్రభుత్వం ఎలాంటి ఒప్పందాలు చేస్తోంది? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు, కొలిచే లక్ష్యాలతో కూడిన ఉపాధి ప్రణాళిక ఇప్పుడు అవసరం.

### వార్త నిర్భయం ప్రత్యేక కథనం:

తెలంగాణ యువత భవిష్యత్తుపై ఈ గణాంకాలు ఎలాంటి హెచ్చరిక ఇస్తున్నాయి? జిల్లాల వారీగా ఉద్యోగ పరిస్థితి ఎలా ఉంది? ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు అవకాశాలు ఎంతవరకు పెరిగాయి? తెలంగాణలో యువత నిరుద్యోగం 18.1 శాతం.. పట్టణ యువతుల్లో 28.6 శాతం Meta Description: తెలంగాణలో 1529 ఏళ్ల యువతలో నిరుద్యోగం 18.1 శాతంగా నమోదైంది. పట్టణ యువతలో 22 శాతం, పట్టణ యువతుల్లో 28.6 శాతం నిరుద్యోగం ఉన్నట్లు తాజా నివేదిక ఆధారిత సమాచారం వెల్లడించింది.

## శివాజీ విగ్రహం వెనుక సూపర్ మార్కెట్ వీధిలో నిలిచిపోతున్న వర్షపు నీరు



ఎడపల్లి, ప్రతినిధి ఆగస్టు 24 (వార్త నిర్భయం):

ఎడపల్లి గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వెనుక ఉన్న సూపర్ మార్కెట్ వీధిలో వర్షపు నీరు నిలిచిపోతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల శివాజీ విగ్రహం వద్ద ప్రధాన రహదారి ఎత్తు పెంచడంతో, దాని వెనుక ఉన్న వీధిలోని సీసీ రోడ్డు ప్రధాన రహదారితో పోలిస్తే పల్లంగా మారింది. దీంతో వర్షం కురిసిన ప్రతిసారి నీరంతా వీధిలోనే నిలిచిపోతుండగా, బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేక సమస్య తీవ్రంగా మారుతోందని కాలనీ వాసులు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఆ మార్గంలో నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సీసీ రోడ్డు ఉన్నప్పటికీ దాని ఎత్తు తక్కువగా ఉండటమే సమస్యకు ప్రధాన కారణమని 4వ వార్డు సభ్యులు తెలిపారు. సంబంధిత వీధిలోని సీసీ రోడ్డును తగినంత ఎత్తు పెంచి, వర్షపు నీరు సులభంగా బయటకు వెళ్లేలా పునర్నిర్మించాలని గ్రామ సర్పంచ్ రాంచందర్‌కు వారు వినతి చేశారు.

## సమస్య పరిష్కరించకపోతే ధర్నాలు చేస్తాం: బోధన్ రైతులు



బోధన్ పట్టణం ఆగస్టు 24 (వార్త నిర్భయం )

యూరియా యాప్లో సాంకేతిక సమస్య కారణంగా యూరియా బుకింగ్ చేసుకోలేకపోతున్నామని బోధన్ పట్టణంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం బోధన్ ఆర్డీఓ విజయ కుమారికి వినతిపత్రం అందజేశారు. యాప్లో సాంకేతిక సమస్యల వలన యూరియా పొందలేకపోతున్నామని తెలిపారు. సమస్యను పరిష్కరించే వరకు మాన్యువల్ పద్ధతిలో యూరియా పంపిణీ చేయాలని వారు కోరారు. లేదంటే రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సీసీ రోడ్డు, తాగునీటి పనులకు శంకుస్థాపన





సూర్యాపేట బ్యూరో ఆగస్టు 24 వార్త నిర్భయంసూర్యాపేట: పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 34వ, 2వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. 34వ వార్డులో ఎంపీ గ్రాంట్ నిధులతో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, 2వ వార్డులోని ఎస్సీ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తాహెర్, సయ్యద్ తన్వీర్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర,జిల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సూర్యాపేట బ్యూరో ఆగస్టు 24 వార్త నిర్భయం

సూర్యాపేట పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్ వార్డులో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర,జిల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ది విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తాం,

### అనుమతి ఇప్పించండి,
### హన్మకొండ జిల్లా కలెక్టర్ కు మైనార్టీ ఉద్యమకారుల విజ్ఞప్తి.

హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 24 ( వార్త నిర్భయం )

తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ గా సేవలందించిన పెద్ద సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని హనుమకొండలోని అలంకార్ సెంటర్లో ప్రతిష్టించాలనుకుంటున్నామని వరంగల్ జిల్లా మైనార్టీ ఉద్యమకారులు పేర్కొన్నారు. పెద్ది విగ్రహాన్ని అలంకార్ సెంటర్లో నెలకొలుపు కొనుటకు సంబంధిత శాఖల ద్వారా అనుమతులు ఇప్పించాల్సిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైనార్టీ ఉద్యమకారులు మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి తనదైన శైలితో నిత్యం ప్రజా సేవలో కొనసాగడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అత్యంత క్రియాశీల పాత్ర పోషించిన నాయకుడు అన్నారు. ఇటీవల వారు అస్వస్థలు కాగా ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దురదృష్టవశాత్తు వారు తుది శ్వాస విడిచినప్పటికీ వారి సేవలకు గుర్తుగా ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో వారి అంత్యక్రియలు జరిపిందని గుర్తు చేశారు. అటువంటి ప్రజా నాయకుల స్ఫూర్తి భావితరాలకు అందించడం కోసం విగ్రహ ఏర్పాటు కార్యక్రమం జరుగుతుందని అందుకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇప్పించాలని వారు కోరారు, ఈ



కార్యక్రమంలో ఉద్యమ నాయకులు నాయిమోద్దీన్, కమరున్నీసా, షేక్ అబ్దుల్ నబీ,మాజీద్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ అందుబాటు లేకపోవడంతో సంబంధిత అధికారికి తమ వినతి పత్రాన్ని అందజేశారు.

## చిన్న వడ్డేపల్లి చెరువు 80 ఫీట్ల నాలా బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి - వివిధ ప్రజా సంఘాలు డిమాండ్

హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 24 ( వార్త నిర్భయం )

అడిషనల్ కలెక్టర్ జి సంధ్యా రాణి గారికి వినతి పత్రం సమర్పిస్తున్న చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్, మంజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పోతన వెంకటేశ్వర్లు, తదితరులు. అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ 13 వ డివిజన్ లోని దేశాయి పేట శివారు చిన్న వడ్డే పల్లి చెరువు కు 80 ఫీట్ల నాలా ఉన్నది, అట్టి నాలా బఫర్ జోన్ లో భారీ భవన సముదాయం అక్రమశీగా నిర్మాణం జరుగుతున్నది, సుప్రీం కోర్టు తీర్పు కు విరుద్ధంగా నాలా బఫర్ జోన్ లో జి డబ్ల్యూ ఎం సి పర్మిషన్ ఎలా ఇచ్చిందని, వెంటనే కలెక్టర్ విచారణ చేపట్టి అక్రమంగా బఫర్ జోన్ లో ఇచ్చిన పర్మిషన్ ను రద్దు చేసి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి చెరువు నాలా బఫర్ జోన్ ను కాపాడాలని డిమాండ్ చేశారు




## సమాజ సేవకులు మహంకాళి సోమయ్య పుట్టిన రోజు వేడుకలు

సూర్యాపేట బ్యూరో ఆగస్టు 24 వార్త నిర్భయం సమాజ సేవకులు సూర్యాపేట శ్రీ వాసవి సేవాసమితి జిల్లా సభ్యులు సీనియర్ సిటిజన్ మహంకాళి సోమయ్య పుట్టిన రోజు వేడుక సోమవారం జిల్లా కేంద్రంలోనీ శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయం లో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ మహంకాళి సోమయ్య సూర్యాపేట సీనియర్ సిటిజన్ లోఎన్నో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. 75 సంవత్సరాల వయసులోనూ కూడా నవ యువకుడిగా ఎన్నో సమాజసేవ కార్యక్రమాల్లో తనదైన శైలిలో పాల్గొంటున్నారని కొనియాడారు. శ్రీ వాసవి సమితి ఎల్లప్పుడూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సేవా సమితి ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్



ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ మహంకాళి ప్రణీత్ సభ్యులు శ్రీరంగం రాము, పోలా లక్ష్మీ నారాయణ, తాటిశెట్టి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన చిన్నారికి పరామర్శ

### మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి

రాజనగరం ఆగస్టు 24 (వార్త నిర్భయం)



రాజానగరం మండలం వెస్ట్ గొనగూడెం గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు రాచపోతుల సురేష్ గారి అన్నయ్య కుమార్తె ఇటీవల ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆ చిన్నారికి రాజమండ్రిలోని సిద్ధార్థ చిల్డ్రన్స్ ఆసుపత్రి (.సిద్ధార్థ చిల్డ్రన్ హాస్పిటల్ )లో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే రాజనగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు ఆసుపత్రికి చేరుకుని, చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి కొండంత ధైర్యాన్ని అందించారుఅనంతరం ఆమె ఆసుపత్రి వైద్యులతో స్వయంగా మాట్లాడి, చిన్నారికి అవసరమైన



మెరుగైన వైద్య చికిత్సను అందించాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరగా కోలుకునేలా చూడాలని కోరారు. ఆ పాప త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## కాజీపేటలోని వైయస్సార్ నగర్ గుడిసెలను పరిశీలించిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

### గుడిసే వాసుల సమస్యలను అడిగితే తెలుసుకొని వారికి భరోసానిచ్చిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ .

హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 24 ( వార్త నిర్భయం )

అనంతరం వారు మాట్లాడుతూ:

షాపూర్ ఇరాని కుటుంబ సభ్యులమని కొందరు వచ్చి ఈ భూమిని మింగాలని చూస్తున్నారు. పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. పేదలు 2005 లో ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు..కోర్టు కేసులో ఉన్నదని కాంప్లెక్స్ కు మూడు సంవత్సరాల క్రితం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ ఓ సి ఇచ్చింది.దొంగ పేపర్లు పుట్టించి తప్పుదోవ పట్టిస్తున్నారు.

**ఇది ముమ్మాటికి ప్రభుత్వం స్థలం.**

ఇక్కడ ఉంటున్న వారికి ఇంటినంబర్లు, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డు వచ్చాయి.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి పేదలను భయపెడుతున్నారు.ఈ భూమిని మింగడానికి కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారు.అనేక కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఎన్నిక సమయంలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల కోసం భూమిని కేటాయిస్తే మా పై కేసులు నమోదు అయ్యాయి..... కేసులను కోర్టు కొట్టి వేసింది. రాక్షసులలాగా రాబందుల లాగా ప్రభుత్వ భూమి పై కన్ను వేశారు.అక్రమంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ నిర్మాణాన్ని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఎలా ఎన్ ఓ సి ఇచ్చారు.పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారు.... మాపై దౌర్జన్యం చేస్తున్నారు అని కంప్లైంట్ ఇస్తే ఇచ్చిన వారిపైనే కేసులు నమోదు చేస్తున్నారు..బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తుంది.అవసరం ఐతే సుప్రీంకోర్టు వరకు తీసుకెళ్తాం.ప్రభుత్వ కార్యాలయలను ఈ స్థలంలో నిర్మించాలి.అనంతరం రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ తో మాట్లాడారు..





## బీసీ సంక్షేమ సంఘం బిజెపి పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్ కు సన్మానం



సూర్యాపేట బ్యూరో ఆగస్టు 24 వార్త నిర్భయం

సూర్యాపేట: సూర్యాపేట పట్టణ బిజెపి అధ్యక్షులు గా ఇటీవల ఎన్నికైన బూర మల్సూర్ గౌడ్ ను పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం బిసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుంకర కిరణ్, ముద్దంగుల యాదగిరి, బెజవాడ జగన్ గౌడ్, వెంకన్న గౌడ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం చేయాలి:


### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం ఆగస్టు 24 (వార్త నిర్భయం)

మున్సిపల్, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో భాగంగా చేపట్టిన విచారణలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్లో పీజీఆర్ఎస్ అనంతరం మున్సిపల్, పంచాయతీ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఈఆర్టీలతో సమీక్ష నిర్వహించారు.

## పిజిఆర్ఎస్ లో 35 పిర్యాదు లు



రాజమహేంద్రవరం ఆగస్టు 24 (వార్త నిర్భయం)

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., ఈరోజు అనగా ది. 24.08.2026 వ తేదీన జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలని తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. నేటి పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం కార్యక్రమానికి 35 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి.

## రైతాంగ ఉద్యమానికి సారంపల్లి మల్లారెడ్డి మృతి తీరని లోటు

### రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల హక్కుల కోసం దశాబ్దాల పోరాటం । మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం.

### మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క



హైదరాబాద్, ఆగస్టు 24: (వార్త నిర్భయం) ప్రముఖ రైతాంగ నాయకుడు, రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడిన సారంపల్లి మల్లారెడ్డి మృతి పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి సీతక్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం సారంపల్లి మల్లారెడ్డి జీవితాంతం చేసిన కృషిని మంత్రులు స్మరించుకున్నారు. రైతుల హక్కుల కోసం నిబద్ధతతో పోరాడిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల సమస్యలను ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు.రైతాంగ ప్రయోజనాల కోసం నిరంతరం గళం వినిపించిన మల్లారెడ్డి మరణం రైతాంగ ఉద్యమానికి తీరని లోటని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, సహచరులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మంత్రి సీతక్క కూడా సారంపల్లి మల్లారెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం, రైతాంగ ఉద్యమానికి అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సారంపల్లి మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, సహచరులు, అభిమానులకు మంత్రి సీతక్క తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రైతాంగం కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు





వరంగల్ ప్రతినిధి ఆగస్టు 24 (వార్త నిర్భయం)

వరంగల్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ మిల్స్ కాలనీ మరియు సిసిఎస్ పోలీసలు సంయుక్తంగా సొమవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 12 లక్షల విలువ గల 70.19 గ్రాముల బంగారు అభరణాలు, 527.9గ్రాముల వెండి, 29,875/- రూపాయలు నగదు, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస దోంగతనాలకు సంబంధించి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు కాగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అదేశాల ప్రత్యేక దర్యాప్తు బృందాలను నియమించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ప్రత్యేక దృష్టి సారించి నేర విచారణ చేయడం జరిగింది. గత కాలంగా జరిగిన చోరీలను విశ్లేషణ చేయగా ఈ రోజు ఉదయం ఒక అనుమానిత వ్యక్తిని అదుపులో తీసుకోని విచారించగా మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీలకు సంబందించి కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి.ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల,(27) నివాసం పెద్దపల్లి, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుతం మహరాష్ట్ర లోని చంద్రపూర్‌లో నివాసం వుంటున్న నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాని తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడినట్లుగా ప్రాధమిక విచారణలో వెల్లడైంది. ఈ రోజు ఉదయం మీల్స్ కాలనీ పోలీసులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో అరెస్టు నిందితుడు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోని విచారించగా నిందితుడు పగటి సమాయల్లో తాళం వేసివున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు 2024, 2025 మహారాష్ట్రలో మొత్తం నాలుగు చోరీలకు పాల్పడటంతో నిందితుడిని మహరాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించగా, బెయిల్‌పై జైలు విడుదలయినాడు.నిందితుడు జైలు నుండి విడుదల ఆయిన అతనిలో ఎలాంటి మార్పురాకపోవడం మరో మారు నిందితుడు ఈ సంవత్సరం మీల్స్ కాలనీ పరిధిలోని శివనగర్, ఎస్.ఆర్.ఆర్ నగర్ ప్రాంతంలో తాళం వేసి వున్న ఇండ్లల్లో వరుస చోరీలకు పాల్పడినట్లుగా నిందితుడు విచారణలో వెల్లడించాడు. చోరీకి పాల్పడిన అంతర్ రాష్ట్ర నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ రామకృష్ణ,మీల్స్‌కాలనీ ఇన్స్ స్పెక్టర్ స్వామి, ఎస్. ఐ మహేష్, ఏ. ఏ.ఓ సల్మాన్ పాషా తో పాటు క్రైంగ్ సిసి ఎస్. మీల్స్ కాలనీ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కాంట్రాక్టర్‌గా కాదు.. కూలోడిగా పనిచేసింది రైతుల కోసమే.

### కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభం - 4,235 ఎకరాలకు సాగునీరు

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి బ్యూరో, ఆగస్టు 25 (వార్త నిర్భయం)

కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం జీవో లతో కమిషన్లు దండుకుందే తప్ప ప్రాజెక్టును పూర్తి చేయలేదని విమర్శించారు.సోమవారం రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డిలతో కలిసి వనపర్తిలో కర్నె తండా లిఫ్ట్ పంపులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.రూ.87.53 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని 18 తండాల పరిధిలో 4,235 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఇందులో వనపర్తి జిల్లాలో 3,384 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 851 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో రూ.87 కోట్లతో జీవో తీసుకువచ్చినా రూ.47 కోట్లు ఖర్చు చేసి పనులను మధ్యలోనే నిలిపివేశారని, ప్రజా ప్రభుత్వం వచ్చాక దశలవారీగా రూ.29 కోట్లు ఖర్చు చేసి మిగిలిన పనులు పూర్తి చేసిందన్నారు."ప్రజల కోసం, రైతుల కోసం కాంట్రాక్టర్‌గా కాదు అవసరమైతే కూలోడిగా కూడా పనిచేశాను. నియోజకవర్గ ప్రజలకు నీళ్లు అందించాలన్న లక్ష్యంతో పగలు రాత్రి కష్టపడ్డాం" అని అన్నారు.తవ్విన కాలువలకు బొక్కలు పెట్టి, కమిషన్ల కోసం జీవోలు తీసుకువచ్చినంత మాత్రాన అది అభివృద్ధి కాదన్నారు.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ - కర్నె తండా ప్రాజెక్టుతో 4,235 ఎకరాలకు లబ్ధి చేకూరుతుందని, గిరిజనుల ఆకాంక్ష మేరకు ప్రాజెక్టుకు శ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో హామీలే కాదు.. అదనపు సంక్షేమం కూడా

### రూ.87.53 కోట్లతో కర్నె తండా లిఫ్ట్ ప్రారంభం - 4,235 ఎకరాలకు సాగునీరు.

### మంత్రి కోమటిరెడ్డి



వనపర్తి బ్యూరో, ఆగస్టు 25 (వార్త నిర్భయం)రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లాలో రూ.87.53 కోట్ల వ్యయంతో నిర్మించిన కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని 18 తండాల పరిధిలో 4,235 ఎకరాలకు సాగునీరు అందనుంది.మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల సాయం, రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ, రూ.36 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నె తండా ద్వారా వనపర్తిలో 3,384 ఎకరాలు, నాగర్ కర్నూల్ లో 851 ఎకరాలకు నీరు అందుతుందని, గిరిజనుల ఆకాంక్ష మేరకు దీనికి శ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గా పేరు మారుస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఏటా రూ.60 వేల కోట్లు వడ్డీ కడుతున్నామన్నారు. యువత మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.గత పాలకులు ప్రాజెక్టులు పూర్తి చేశామని మభ్యపెట్టారని, పెండింగ్ పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందన్నారు. రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.47 కోట్లు ఖర్చు చేసి పనులు ఆపేసిందని, ప్రజా ప్రభుత్వం వచ్చాక రూ.29 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశామని, మిగిలిన భూసేకరణ పనులకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.2,100 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం సర్జ్ పూల్ వద్ద నీటి ప్రవాహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.41.75 కోట్లతో రహదారి విస్తరణకు శంకుస్థాపన, సబ్ స్టేషన్ ప్రారంభం

### మౌలిక వసతులతో గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం : మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి



వనపర్తి బ్యూరో ఆగస్టు 25 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని దావాజిపల్లిలో రూ.41.75 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. వనపర్తి-2 ప్యాకేజీ కింద ఆర్‌డబీ పాన్గల్ నుంచి దావాజిపల్లి, ఖానాపూర్ మీదుగా పుల్గార్చెర్ల వరకు ఉన్న రహదారిని రెండు లేన్లుగా విస్తరించనున్నారు.అనంతరం దావాజిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సబ్ స్టేషన్ తో పరిసర గ్రామాల్లో లో-వోల్టేజీ సమస్య, విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు.రహదారుల అభివృద్ధితో రైతులు పంటలను మార్కెట్ కు సులభంగా తరలించవచ్చని, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల సాగునీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం ముందు రేవంత్ సర్కార్ మోకరిల్లింది -

### ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల నిర్ణయం వెనక్కి తీసుకోవాలి. ఉచిత విద్యుత్ కు ముప్పు కల్వకుంట్ల కవిత.

హైదరాబాద్, ఆగస్టు 24 (వార్త నిర్భయం). గృహ విద్యుత్ కనెక్షన్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.బంజారాహిల్స్ లో సోమవారం మాట్లాడుతూ - కేంద్రం తీసుకొచ్చిన పథకంలో భాగంగానే రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని, ఇది అదానీ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వల్ల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీలకు రాయితీ విద్యుత్, లాండ్రీ, సెలూన్లకు ఉచిత విద్యుత్ పథకాలకు ముప్పు వస్తుందన్నారు.సెల్ ఫోన్ రీచార్జ్ లా ముందే డబ్బు చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సి వస్తుందని, రీచార్జ్ అయిపోగానే కరెంట్ పోతుందని, యూపీలో ప్రజలు మీటర్లను పీకి విద్యుత్ ఆఫీసుల్లో పడేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.అనంతరం పీపుల్స్ ప్లాజాలో విద్యుత్ ప్రదర్శన-2026 ను సందర్శించి 'మన కరెంట్ ను అదానీ చేతుల్లో పెట్టొద్దు' అని సూచించారు.జీవో 97 రద్దు చేయాలి - విద్యార్థుల ఆందోళనపాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే జీవో 97ను రద్దు చేయాలని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం ఛలో సచివాలయానికి పిలుపునిచ్చింది. సచివాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

